www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం, 26 నవంబర్ 2023 పేజీలు : 10

# కాంగ్రెస్ గెలిస్తే కారుచీకట్లే..

- కాంగ్రెస్‌లో ఆరు గ్యారెంటీలుకాదు ఆరడజను ముఖ్యమంత్రులు
- పెద్ది సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత రెండు పంటలకు నీళ్లు వచ్చినయ్..
- కరోనా కష్టకాలంలో కూడా సీఎం కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు..
- ఇక్కడున్న ప్రజలే కేసీఆర్కు బాసులు..
- కాంగ్రెస్‌ను నమ్మితే నక్కతోక పట్టుకొని గోదావరిలో ఈదినట్టే..
- నెక్కొండ రోడ్ షోలో మాట్లాడిన మంత్రిహరీష్ రావు..

**వరంగల్, నెక్కొండ, అక్షరం న్యూస్:** కాంగ్రెస్ గెలిస్తే కారుచీకట్లేనని రాష్ట్ర వైద్యా ఆరోగ్యశాఖమంత్రి తన్నీరుహరీష్‌రావు అన్నారు. శనివారం వరంగల్ జిల్లా నెక్కొండలో నర్సంపేట బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి మద్దతుగా రోడ్ షోనిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ ఆరుగ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని అన్నారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెసోళ్లకు కుర్చీలకొట్లాటా తప్ప ప్రజల సంక్షేమం పట్టదన్నారు.కర్ణాటక ప్రజలు ఐదుగ్యాంరెటీలకు మోసపోయి ఓటేస్తే కరెంటు రాక విద్యార్థుల స్కాలర్షిప్‌లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఓట్లు రాగానే డీల్లీనుంచి రాహుల్, ప్రియాంకగాంధీ, డీకే శివకుమార్ తదితర నాయకులు హామీలు గుప్పిస్తున్నారని అన్నారు.వాళ్లకి ఎద్దెరెకన. ఎవుసం ఎరుకన ఓట్లు అయిపోగానే వాళ్లు ఢీల్లీకి పోతారని, మరి తెలంగాణ ప్రజలు ఎక్కడికి పోవాలో కాగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చినప్పటినుంచి రెండు పంటలు పండి రైతల ముఖాలు కళకళలాడుతుంటే అది గిట్టని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు దొంగహామీలు ఇచ్చి గద్దెనెక్కె ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.మోసపోయి ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్, రైతుబంధు, దళితబందు, బీసీబంధులు నిలిచిపోతాయని అన్నారు.ఇప్పటికే రైతుబంధు, దళితబంధు రాకుండ ఎన్నికలకమీషనర్‌కు ఫిర్యాదు చేశారని గుర్తుచేశారు.ఐనప్పటికి దేవుని దయతో రైతుబంధుకు విడుదలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు.ఈడబ్బులు వచ్చే సోమవారం నుంచి రైతుల అకౌట్లలో జమ అవుతుందన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి రైతబిడ్డ, తోటి ఉద్యమకారుడు, భూకబ్జాలు, కమీషన్‌లు తీసుకోనేటువంటి మచ్చలేని నాయకుడని అన్నారు.నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించే గొప్పమనస్సున్న నాయకుడని కొనియాడారు.ఇటువంటి నాయకుడిని ప్రజలు కడుపులో పెట్టుకుని మరోసారి భారీమోజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.హరీష్‌రావు పంచ్‌డైలాగ్‌లతో విశేష స్పందన నెక్కొండలో జరిగిన రోడ్‌షోలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. ఒకప్పుడూ దొంగొలే వచ్చే కరెంట్‌తో

మిగతా2 లో..





## సీఎం కేసీఆర్ పాలనలోనే
# ప్రజా సంక్షేమం..

- ప్రజా ఆకాంక్షకు అనుగుణంగానే సీఎం కేసీఆర్. పాలన.
- 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు, ఆత్మహత్యలు
- సీఎం కేసీఆర్ సంక్షేమ ప్రతి గడపకు చేరువ
- మూడేళ్ల కాలంలోనే రామగుండంను ఇతర నియోజక వర్గాలకు దీటుగా తీర్చిదిద్దా
- అధికార దాహం కోసం వస్తున్న నాయకులను తరిమికొట్టండి
- అభివృద్ధిని చూసి ఓటేయండి
- రామగుండం శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్

2లో

## ప్రధాన పార్టీ అభ్యర్థుల్లో వణుకు పుట్టిస్తున్న | స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క
### అలియాస్ శిరీష

**నాగర్ కర్నూల్ (అక్షరం న్యూస్):** సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి కొమ్ములు తిరిగిన రాజకీయ నాయకులను ఎదిరించి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన బర్రెలక్క (శిరీష)కు కండంతరాల నుంచి మద్దతు పొందుతూ ప్రజలు నుంచి అపూర్వ స్పందన లభిస్తున్న

2లో



# డబ్బుల పంపిణీకి రంగం సిద్ధం..

- బూతు కమిటీలకు చేరిన నగదు
- ఓట్ల కోసం ఈ సారి నోట్లనే నమ్ముకున్న అభ్యర్థులు
- ఒకరిని మించి ఒకరు పంపిణీకి ఏర్పాట్లు
- బూతుల వారిగా జాబితాలు సిద్ధం



2లో..

**పెద్దపల్లి ప్రతినిధి అక్షరం న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు మరో ఐదు రోజులు ఉండగా, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో ఓటర్లకు పెద్దమొత్తంలో డబ్బులు పంపిణికి అభ్యర్థులు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే నగదు బూతు కమిటీలకు చేరగా, ఎవరికి డబ్బులు ఇవ్వాలనే దానిపై ప్రత్యేక జాబితా కూడా రూపొందించి సిద్ధం చేసినట్టు సమాచారం. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి టీఆర్ఎస్ నుండి దాసరి మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి చింతకుంట విజయ రమణా రావు, బీజేపీ నుండి దుగ్యాల , ప్రదీప్ కుమార్, బీఎస్పీ పార్టీ నుండి దాసరి ఉషా తో పాటు 17 మంది ఎన్నికల బరిలో నిలిచారు.

# కాంగ్రెస్ గెలిస్తే కారు-చీకట్లే..



(మొదటి పేజీ తరువాయి)

ఎవుసం ఎట్టా చేద్దురా అని రైతులు ఆవేదనగా పాడుకునేవారని పాటపాడి వినిపించారు.ఒకప్పుడు తెలంగాణ పల్లెలు నేను రానుబిడ్డో సర్కారు దవాఖనాకు అనే పరిస్థితి నుంచి నేడు పోదాం పదరా సర్కార్ దవాఖానాకు అనే పాటల రూపంలో పాడిన పంచ్‌డైలాగ్‌లకు ప్రజలు విశేషంగా స్పందించారు.

**ప్రత్యర్థుల కుట్రలను పటాపంచలు చేయండి..: బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి..**

మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శనివారం జరిగిన ఎన్నికల బిఆర్ఎస్ ఏమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ.. గతంలో నాపై పోటీ చేసిన పత్యార్థులు దొంతి, రేవూరి ఒక్కటై నన్ను ఓడించాలని కుట్రలకు తెర లేపారని ప్రజలు గమనించారని అన్నారు. వాళ్ల లాగా నాకు చెందాలు, దందాలు, కాంట్రాక్టులు, కమిషన్లు, లేవన్నారు. నిత్యం ప్రజలకు సేవ చేయడమే తెలుసని అన్నారు. కోట్ల రూపాయల నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు చేశామని గుర్తు చేసారు. ప్రజలు అభివృద్ధి చేసిన నాకు మరోసారి అవకాశం ఇస్తే ప్రజల రుణం తీర్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, జడ్పీటీసీ సరోజన హరికిషన్, ఎంపీపీ రమేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, అధికార ప్రతినిధి రమేష్ యాదవ్, సొసైటీ చేర్మెన్లు మారం రాము, సంపత్ రావు, నాయకులు రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, బాలకృష్ణ, మహబూబ్ పాషా, బక్కి కుమారస్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలోనే ప్రజా సంక్షేమం..

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** ఢిల్లీ నాయకుల పాలనలో తెలంగాణ రాష్ట్ర పాలన అస్తవ్యస్తంగా తయారవుతుందని,అంతేకాకుండా గులాంగిరి పాలన కొనసాగుతుందని అభివృద్ధి సంక్షేమల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి వస్తుందని,తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమంలో నెంబరు వన్ నిలిపిన సంక్షేమ సారధీ సిఎం కేసీఆర్ కి మద్దతుగా నిలువాలనీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనీ రామగుండం శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 25,46 డివిజన్లో ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మంగళ హారతుల తో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన ను కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు.2018లో గెలిచిన తర్వాత,కరోనాతో రెండేళ్ల పాటు రామగుండం లో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు.ఆ తర్వాత కోట్లాది రూపాయలతో అభివృద్ధిని ఆపకుండా రామగుండం ఇతర నియోజకవర్గాలకు దీటుగా తీర్చిదిద్దానని అన్నారు.అభివృద్ధి సంక్షేమవిషయంలో ఏనాడు కూడా మడమ తిప్పలేదని ఆయన తెలిపారు రామగుండం అభివృద్ధి కోసం నిరంతరంగ కృషి చేశానని ఆయన అన్నారు. 55యేండ్ల కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు ఆత్మహత్యలతో ప్రజల జీవనం ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రాంతాన్ని చీకటి అలముకుందని అన్నారు.మహా నాయకుడు కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రము ఏర్పడ్డాక కేవలం పదేళ్ల కాలంలోనే రాష్ట్రం దేశంలో అగ్రగామిగా నిలిచింది అన్నారు.నిరుపేదలకు అవసరమైన సంక్షేమ పథకాల ను చేశారని అన్నారు.కాలేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్ర రైతాంగంలో కొత్త ఆశలు చిగురించాయని అన్నారు. రూ.200 ఉన్న పెన్షన్ను రూ.2000కు పెంచి వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు ఆర్థిక మనోధైర్యాన్ని నింపారని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలో అమలవుతు న్నాయని అనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. మంచి ప్రభుత్వానికి గొప్ప నాయకునికి రాష్ట్ర ప్రజలు ఎప్పుడు అండగా నిలుస్తారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా కేసీఆర్ ప్రతి సమస్య పరిష్కారానికి సంక్షేమ పథకాన్ని జోడించి అమలు చేశారని అన్నారు.ఆసరా పెన్షన్,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్,రైతుబంధు,రైతు బీమా,దళిత బంధు, బీసీ బందు అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.అంతేకాకుండా రాబోయే కాలంలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలను మెరుగుపరిచి అమలు చేయడానికి సిద్ధంగా కెసిఆర్ ఉన్నారని అన్నారు. ఎన్నికల టూరిస్ట్ గా పిలువబడే కాంగ్రెస్,బిజెపి నాయకులు అధికార దాహం కోసం పరితపిస్తున్నారు తప్ప ప్రజా సంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు.డబ్బు సంచులతో వస్తున్న ఆయా పార్టీ నాయకులను తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.అంతేకాకుండా గత ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో గెలిచిన నేను మీ ఆరోగ్య సంరక్షణ కోసం జిల్లాలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాల ను రామగుండంలో ఏర్పాటు చేశానని అన్నారు. ఈ కళాశాలతో నిరుపేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని అన్నారు.సీఎం కేసీఆర్ మన ఆడబిడ్డ ల సంక్షేమం కోసం ఆరోగ్య మహిళ పథకాన్ని చేపట్టారని,ప్రతి మంగళవారం శరీరంలో చిన్న ఆరోగ్య సమస్య ఉన్న స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్య చికిత్స చేయించుకోవాలని అనుకోరారు.గత పాలకుల కంటే గత మూడేళ్ల కాలంలోనే రామగుండం అన్ని విధాలు అభివృద్ధి చేశానని అన్నారు.అదేవిధంగా పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు దత్తత తీసుకుంటానని ఇచ్చిన హామీతో రాబోయే కాలంలో రామగుండం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు.రామగుండంను ఇండస్ట్రియల్ కారిడారిగా,టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు.అభివృద్ధి సంక్షేమం కోసం ఎవరు పని చేస్తున్నారో ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు.రాష్ట్రంలో ఇంతటి గొప్ప పాలన అందించిన సీఎం కేసీఆర్ కి నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే చందర్ కోరారు.అనంతరం ఎమ్మెల్యే చందర్ ఇంటింటికి ప్రచారం చేపడుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు,నాయకులు నడిపెల్లి మురలీధర్ రావు,అడ్డాల రామస్వామి,నూతి తిరుపతి,బిక్షపతి,జిమ్మి బాబు, చిప్ప రాజేష్,ఆడెపు రాజేశం,దేవి లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.





## ప్రధాన పార్టీ అభ్యర్థుల్లో వణుకు పుట్టిస్తున్న స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క

(మొదటి పేజీ తరువాయి)

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన నిరుద్యోగి శిరీష ప్రధాన పార్టీ అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుంది బర్రెలక్క ఎలియాస్ శిరీష ఒక సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించిన శిరీష డిగ్రీ వరకు చదివి ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు రాక స్వయం ఉపాధి వెతుక్కుంటూ నాలుగు బర్రెలను కొనుక్కొని స్వయం ఉపాధి తో జీవిస్తున్న శిరీష కరోనా సమయం లో బర్రెలను మేపుతు హాయ్ ఫ్రెండ్స్ నేను శిరీషను ఉద్యోగం లేక స్వయంగా బర్రెలను కొనుక్కొని కాసుకుంటున్నానని ఆవేదన వ్యక్తం చేస్తూ చేసిన కేవలం 30 సెకండ్ల వీడియో యూట్యూబ్ ఛానల్ లో వైరల్ అయి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది అప్పటినుంచి శిరీష తన యూట్యూబ్ ఛానల్ ను నిర్విరామంగా కొనసాగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో అభిమానాన్ని చూరగొన్న శిరీష ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఆమె కొల్లాపూర్ నియోజక వర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగింది మొదట్లో నామమాత్రంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆమెకు దేశం నలుమూలల నుండి కండంతరాల నుండి మద్దతు లభించడంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థుల్లో దడ పుట్టిస్తుంది బిఆర్ఎస్ నుండి సిటింగ్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు బిజెపి నుండి ఎలినేని సుధాకర్ రావు లు ప్రధాన పార్టీ లోనుండి రంగంలో ఉండగా ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని అందరూ అనుకున్న తరుణంలో అన్యూహంగా బర్రెలక్క (శిరీష)కు నిరుద్యోగుల మద్దతు ప్రజల మద్దతు శిరీష పక్షాన ప్రచారం చేయడానికి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో వచ్చి శిరీష కు ఓటు వేయాలని ప్రచారం చేయడం మేధావులు న్యాయవాదులు మద్దతు తెలియజేస్తూ కొల్లాపూర్ చేరుకోవడం సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ. పవన్ కళ్యాణ్ సైతం శిరీష కు మద్దతు తెలియజేయడం వివిధ సామాజిక కార్యకర్తలు సంఘాల మద్దతు తెలియజేయడం జరిగింది దాంతో శిరీష గ్రాఫ్ ఏకంగా పెరిగిపోయింది ఈనెల 21వ తేదీన ప్రచార నిర్వహిస్తున్న శిరీష సోదరునిపై గుర్తులేదు వ్యక్తులు దాడికి పూనుకోవడం తో శిరీష తనకు భద్రత కల్పించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో కోర్టు స్పందించి శిరీష కు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్య వరకు భద్రత కల్పించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది అంటే శిరీష ఏ స్థాయిలో ప్రజల్లో దూసుకుపోతుందో అర్థం చేసుకోవచ్చు దాంతో ఏ పార్టీ ఓట్లపై ప్రభావం చూపెడుతుందో నన్ను భయంతో ప్రధాన అభ్యర్థుల గుండెల్లో బుగులు చోటుచేసుకుంది ఏది ఏమైనా శిరీష నైతికంగా విజయం సాధించినట్టేనని స్థానికులు చర్చించుకుంటున్నారు ప్రభుత్వ వ్యతిరేక ఓటు గంపగుత్తగా మొత్తం తమకే పడతాయని భావించిన బిజెపి కాంగ్రెస్ అభ్యర్థుల ఓటు బ్యాంకు గండి పడే అవకాశం లేకపోలేదు దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు ఒక స్వతంత్ర అభ్యర్థి ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపోటములను శాసించే స్థాయికి ఎదిగిందంటే శిరీష ప్రభావం కొల్లాపూర్ నియోజక వర్గంలో ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అంగబలం ధన బలం లేకున్నా స్వచ్ఛందంగా ముందుకొచ్చి శిరీష కోసం నేను ప్రచారం చేస్తాం గెలిపించుకుంటామని యువకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం వివిధ మాధ్యమాలు శిరీష కు మద్దతు. తెలుపుతూ ముందుకు హర్షించదగ్గ విషయం ఏది ఏమైనా స్వతంత్ర అభ్యర్థి ఈ స్థాయిలో పోటీ ఇవ్వడం ప్రచారం చేపట్టడం చూస్తుంటే యువత మార్పులు కోరుకుంటున్నారు అనేది స్పష్టంగా అర్థం అవుతుంది.

## డబ్బుల పంపిణీకి రంగం సిద్ధం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన పార్టీలలో బీజేపీ అభ్యర్థి మినహా, మిగితా వారు ఎన్నికల పోరులో నువ్వా, నేనా అన్న రీతిలో దూసుకు పోతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి తరఫున సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ బహిరంగ సభలు, కవిత రోడ్ షోలు జరిగాయి. దాసరి మనోహర్ రెడ్డి దాదాపు అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం కూడా పూర్తి చేశారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి తరపున కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సభ జరగగా, విజయ రమణారావు జోరుగా ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. బీజెపి అభ్యర్థి దుగ్యాల ప్రదీప్ కుమార్ తరపున ఇప్పటి వంకు పెద్ద నాయకుల సభలు జరగలేదు. బీఎస్పీ అభ్యర్థి తరపున ఆ పార్టీ అధినేత్రి మాయవతి, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ కువీణ్ కుమార్ ల బహిరంగ సభలు విజయవంతంగా ముగిశాయి. అయితే ఇక్కడ అభ్యర్థులు ఓట్ల కోసం డబ్బునే నమ్ముకున్నారనే ప్రచారం జరుగుతోంది. ఎన్ని చేసినా, చివరికి డబ్బు ఇస్తేనే ఓట్లు పడతాయని మొదటి నుంచి చెబుతున్న ఓ అభ్యర్థి.. ఈ ఎన్నికలలో ఒక్కో ఓటుకు నియోజకవర్గంలో లక్ష మందికి రూ. 5వేలు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. మరో అభ్యర్థి కూడా అందుకు ఏమాత్రం తగ్గకుండా డబ్బులు పంపిణీ చేసి, గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరో పార్టీ అభ్యర్థి డబ్బులనే నమ్ముకుని ఎన్నికల బరిలో నిలిచినట్టు నిలిచినట్టు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికీ ప్రచారం కోసం డబ్బులను మంచి నీళ్లల ఖర్చు పెడుతున్న సదరు అభ్యర్థి చివరి దశలో ఓటర్లకు పెద్ద మొత్తంలో డబ్బులు పంపిణీ చేయడానికి సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఎన్నికలకు కొద్ది రోజులు ముందే డబ్బులు పంపిణీ చేయాలని అన్ని ఏర్పాట్లు చేసినట్టు సమాచారం.

**ఒకరోజు ముందు మద్యం:** ఎన్నికలకు ముందు డబ్బులు పంపిణీ చేసి ఊరుకోకుండా, ఒక రోజు ముందు రోజు ఓటర్లకు మద్యం సీసాలు పంచడానికి ప్రధాన పార్టీల నేతలు రంగం సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. ఇప్పటికే మద్యం బాటిళ్ళు నమ్మకమైన కార్యకర్తల ఇండ్లలో, ఇతర చోట్ల భద్ర పరిచినట్టు తెలుస్తుంది. ఎన్నికల కమీషన్ ఈసారి కఠినంగా వ్యవహరిస్తూ, గట్టి నిఘా ఏర్పాటు చేసిన నేపధ్యంలో డబ్బు. మద్యం పంపిణీ ఎలా జరుగుతుందో చూడాలి.

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- కల్లెపల్లి అశోక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 25 అక్షరం న్యూస్:** కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లి లో కోటి సంతకాల సేకరణ కోటి సంతకాల సేకరణతో చలో ఢిల్లీ డిసెంబర్ 4వ తేదీన ఉంటుందని భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపిని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని అన్నారు అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం కెవిపిఎస్ మరియు ప్రజా సంఘాలు సమాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ నేడు ఉదయం 11 గంటలకి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉంటుంది కావున అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఈ సంతకాల సేకరణ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మోదుంపల్లి శ్రవణ్ అరికిల్ల రాజలక్ష్మి కమల నవీన్ నరహరి తదితరులు పాల్గొన్నారు.


## 6 గ్యారంటీలు వివరిస్తూ గడపగడపకు ప్రచారం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 25 అక్షరం న్యూస్:**(ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం రామగిరి మండలం పన్నూరు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోపన్నూరు గ్రామంలో ,తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని వివరించారు.రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని వారు అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, మహిళా కార్యకర్తలు , గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైన్ షాప్ ఏర్పాటు చేయవద్దని కలెక్టర్ వినతిపత్రం అందజేత

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 25 అక్షరం న్యూస్:** రామగిరి మండలం కలవచర్ల గ్రామపంచాయతీ గోకుల్ నగర్ పరిధిలో డిసెంబర్ 01 వ తేదీ నా నూతనంగా ఏర్పాటు చేయనున్న వైన్ షాప్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని గ్రామస్తులు అంతా కలిసి శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది..జనవసులమధ్య మెయిన్ రోడ్డు లో ఉండడం వల్ల మహిళలకు చిన్నపిల్లలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కావున వైన్ షాప్ ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# ఓట్ల కోసం వచ్చే నాయకులను సమస్యలపై ప్రశ్నించండి

- పౌర హక్కుల ప్రజాసంఘాల రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి
- తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కరపత్రం ఆవిష్కరణ




**పెద్దపల్లి టౌన్ నవంబర్ 25 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో 30 నవంబర్ 2023 న జరిగే ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను సమస్యలపై ప్రశ్నించాలని మరియు నిలదీయాలని పౌరహక్కుల సంఘం తెలంగాణ కరపత్రంను శనివారం పెద్దపల్లి తెలంగాణ అమరుల స్థూపం వద్ద పౌర హక్కుల సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం ప్రజా పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి మాట్లాడుతూ

2 జూన్ 2014లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమ సందర్భంగా యావత్ తెలంగాణ సమాజ ఆకాంక్షలను గత పదేండ్ల లో వదిలిపెట్టి నియంతృత్వం నిర్బంధ విధానాలతో పాలన సాగిస్తున్నారని గౌరవెల్లి ప్రాజెక్ట్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూమి సేకరణలో రైతులపై తీవ్ర నిర్బంధం చేసి బలవంతంగా అమలు చేయించి భూసేకరణ చేసి అవినీతితో నాణ్యతలేని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం జరిగిందని అన్నారు అది నాణ్యత లోపించి వంద సంవత్సరాల పైన ఉండే ప్రాజెక్టు కాళేశ్వరం పిల్లర్లు కుంగడం పగుళ్లు రావడం జరిగిందని కరకట్టలు పగిలిపోవడం పంప్ హౌస్ లు మునిగిపోయాయని అన్నారు ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరుగుతుందని గ్రూప్ పేపర్ లీకులు చేసి నిరుద్యోగులను మోసం చేయడం ఆర్టీసీ కార్మికులపై నిర్బంధం మరియు ఆర్టీసీ కార్మిక సంఘాలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నాను 10 సంవత్సరాలుగా కనీస వేతన జీవోలు అమలు చేయకుండా తెలంగాణ వ్యాప్తంగా అసంఘటిత కార్మికులు ఎన్టిపిసి జ్యోతినగర్ రామగుండం లోని 3500 మంది కాంట్రాక్టు కార్మికులు చాలా తక్కువ వేతనాలతో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె అంగన్వాడీల సమ్మె 2022లోసింగరేణి బొగ్గు గనుల్లోని 36 వేల కాంట్రాక్టు కార్మికులు జేబీసీసీఐ హైపవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని 18 రోజులు సమ్మె చేస్తే కెసిఆర్ క్రూరంగా పోలీసులతో అణచివేయడం జరిగిందని బీజేపీ మరియు కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల దశాబ్దపాలనలో 1975 నాటి ఎమర్జెన్సీ ని మించిన అప్రకటిత ఎమర్జెన్సీ అమలుజేస్తూ ప్రజాస్వామిక విలువలను కాలరాస్తూ పాలన కొనసాగిస్తున్నారని ప్రజలను మరియు ప్రజలకు అండగా ఉన్న ప్రశ్నించే గొంతుకలైనటువంటి మేధావులు జర్నలిస్టులు న్యాయవాదులు రచయితలు ప్రజాస్వామ్యవాదులపై అక్రమ ఉపా కేసును ప్రయోగిస్తూ జైల్లో నిర్బంధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణతో పాటు దేశంలో ఎన్ఐఏ దర్యాప్తు సంస్థను దుర్వినియోగం చేస్తు దాడులు చేస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ అంబానీలాంటి కార్పొరేట్లకు విచ్చలవిడిగా అమ్మివేస్తూ ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక చట్టాలైన మూడు వ్యవసాయ చట్టాలను 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా కుదించడం ఎన్ఆర్ సి.సిఏఏ చట్టాలు కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు కాశ్మీర్ ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజిస్తూ నోట్లరద్దు జిఎస్టి అమలు1973 లో జాతీయకరణ చేయబడిన బొగ్గు గనులను 2015 లో ఎంఎండిఏ ద్వారా కమర్షియల్ మైనింగ్ చేయడానికి,వేలం వేయడానికి అనుమతి చట్టం 100 శాతం ఎఫ్డిఐ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడం 2019 లో ఊపా చట్టానికి సవరణతో మరింత క్రూరమైన నిర్బంధాన్ని తేవడం ఫారెస్ట్ రైట్స్ చట్టానికి సవరణలు మనీ లాండరింగ్ చట్టానికి సవరణలు చేసిన బీజేపీ మోడీ ప్రభుత్వానికి కేసీఆర్ మద్దతు తెలిపి బిల్లులు గట్టెక్కించాడని పెద్దపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గత 10 సంవత్సరాలుగా భూకబ్జాలు చేస్తూ గ్రామాల చెరువులలోని నల్లరేగడి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు మానేరు ఇసుక రవాణా మాఫియా అలాగే మానేరులో నాసిరకం చెక్ డ్యాంలు తన బినామీ పేర్లతో నిర్మాణం చేయించాడని కూనారంకు చెందిన ఆరు వందలు ఎకరాల ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేదలు తమకు పంచాలని ఐదు సంవత్సరాలుగా భూ పోరాటం చేస్తే వారికి మూడు రోజుల్లో ఇస్తనాని నేటి వరకు పట్టాలు రాకుండా అడ్డుకొని పోరాటం చేసిన ప్రజలపై పోలీసులచే కేసులు పెట్టించాడని అన్నారు 2018 ఎలక్షన్ల సందర్భంగా కూనారం భూముల కు పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటికి ఐదు సంవత్సరాలయినప్పటికిని పట్టాలు ఇవ్వకుండా అడ్డుకుంటున్నాడని పెద్దపల్లి ఇటుకబట్టికలలో వలస మహిళా కార్మికులపై ఇటుకబట్టి యజమానులు వారి సిబ్బంది చేసిన మానభంగాలు హత్యలపై మనోహర్ రెడ్డి యజమానులకు అండగా ఉండి పోలీస్ కేసులు కాకుండా యజమానులకు రక్షణగా ఉన్నాడని వలస కార్మికులకు అందాల్సిన కనీస వేతనాలు అందకుండా యజమాన్యాలు చేస్తున్న వెట్టి చాకిరి యాజమాన్యాలు చేయడానికి పూర్తిగా సహకరించాడని పెద్దపల్లి జిల్లాల్లో చెరువు శిఖం భూములను ఇతర దేవాదాయ భూములను కబ్జా చేసినాడని ధరణి ద్వారా రంగపూర్ భూములను అక్రమంగ పట్టాలు పొందారని నిరసన తెలిపిన ప్రజలపై ప్రతిపక్షాలపై పోలీసులచే కేసులు పీడి ఆక్ట్ లు నమోదు చేసి పోలీసులతోనీ బెదిరించారని అన్నారు పెద్దపల్లిలో జరిగే అన్ని కాంట్రాక్ట్ పనులు అన్ని తానే బినామీల పేర్లతో చేస్తూ కోట్లు పోగు చేసుకుంటున్నారని జిల్లాలో జరుగుతున్న మాఫియాలకు ఇసుక ఇటుక రియల్ ఎస్టేట్ దందాలకు పూర్తి మద్దతిస్తూ మనోహర్ రెడ్డి ప్రధాన భూమికగా ఉంటూ ప్రజా సంఘాల మిటింగులకు కనీసం హాలు మీటింగులు కూడా జరగకుండ అనుమతి ఇవ్వకుండ సభలను పోలీసులతో అడ్డుకున్నారని అన్నారు ఒకరకంగా ఎమర్జెన్సీ ని మించిన నిర్బంధ స్థితిని పెద్దపల్లి జిల్లాలో నెలకొల్పడానికి దాసరి మనోహర్ రెడ్డినే ప్రధాన భూమిక వహించినాడు119 నియోజకవర్గంలోని టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎంపీలు పట్టణ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు నాయకులు ఇసుక మాఫియా భూకబ్జాలు పోలీస్ కేసులతో తీవ్రంగా ఆర్థిక దోపిడి తో పాటు ప్రజలందరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు వీటన్నిటిని సమీక్షించుకొని కేసీఆర్ ప్రభుత్వం పై ఈ 30 నవంబర్ 2023ఎన్నికల్లో ప్రజలు తీర్పు చెప్పాలని పౌర హక్కుల సంఘం విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాదన కుమారస్వామి శ్రీపతి రాజగోపాల్ నార వినోద్ ఉపాధ్యక్షుడు బొడ్డుపెల్లి రవి సహాయ కార్యదర్శి బాలసాని రాజయ్య జిల్లా కన్వీనర్ మార్వాడి సుదర్శన్ ప్రధాన కార్యదర్శి గాండ్ల మల్లేషం కొకన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

# రోజు రోజుకు ఆదరణ పెంచుకున్న కాంగ్రెస్.. అభ్యర్థి రేవూరి

**హన్మకొండ జిల్లా /దామెర మండలం /పరకాల నియోజకవర్గం /అక్షరం న్యూస్** :జనం ప్రభంజనంలా కదిలారు. రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచార యాత్రకు ప్రవాహంలా కదలివచ్చాడు. దామెర మండలం దుర్గంపేట, సీతారాంపురం, ఊరుగొండ మీదుగా ప్రచారం సాగిన ప్రచారానికి విశేష స్పందన వచ్చింది. రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో వెలగబెట్టిందేమీ లేదన్నాడు. బంగారు తెలంగాణ అని మాయమాటలు చెప్పి బూడిద తెలంగాణగా మార్చారని మండిపడ్డారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, గిరిజన బంధు, నిరుద్యోగ భృతి వంటి హామీలు గాలికి కొట్టుకుపోయాయని ఆరోపించాడు. గత హామీలకే దిక్కులేదు ఇది చాలదన్నట్లుగా ఇండ్ల నిర్మాణానికి రూ.3 లక్షలు అన్నారని, అంతకుముందు ఓసారి రూ.5 లక్షలు అంటూ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి అప్పుల కుప్పగా మార్చారన్నాడు. మహిళలకు ఇవ్వాల్సిన పావలా వడ్డీ రుణాలను కూడా ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇలాంటి మోసపూరిత బీఆర్ఎస్ సర్కారు అవసరమా అంటూ ప్రజలను



అడిగారు. కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. రాబోయేది కాంగ్రెస్ రాజ్యమే అని నిజమైన అభివృద్ధి సంక్షేమం హస్తం పార్టీతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై అవగాహన అవసరం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/నవంబర్ 25 /అక్షరంన్యూస్ :** రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాలులో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగ జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం పట్ల ప్రతి పౌరుడు బాధ్యత, గౌరవంగ నడుచుకోవాలని కోరారు. దేశంలో నివసించే అన్ని మతాల ప్రజల మధ్య ఐక్యత సమానత్వం ఉండాలని రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించారని తెలిపారు. రాజ్యాంగం పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సోదర భావాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. శ్యామ్ శ్రీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏ. సుచరిత, కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డి.రమేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ, అనుబ్రోలు రాంప్రసాదరావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వ కర్మ, నాగప్రవంతి, ఏ.పార్వతి, జిల్లా కోర్టు ఏ. వో మోహన్ దాస్, రామకోటి, నాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లోకి చేరికలు..

- రామగుండం శాసనసభ్యులు, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 25/ అక్షరం న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు.. జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బిజెపి కాంగ్రెస్ సీనియర్ నాయకులు శనివారం ఎమ్మెల్యే చందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చందర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటుతో రైతులకు సంక్షేమం జరగడంతో పాటు, మత్స్య సంపదపై ఆధారపడుతున్న గంగపుత్ర, బెస్త కులస్తులకు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. ప్రజలందరూ ఒక తాటిపైకి వచ్చి సంక్షేమాన్ని కోరుకునే బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ వెన్నుదన్నుగా నిలుస్తూ.. వారి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రజల కష్టాలు తీరుతాయనే ప్రజల్లో ప్రగాఢ విశ్వాసం ఉందని అన్నారు. ధర్మాజీ లక్ష్మణ్, నర్సింగ్, విజయ్, రమేష్, నారాయణ, గణేష్, సదానందం, రజని కుమార్, కమలాకర్, నరేష్, పవన్, చంద్రం, సతీష్, కుమార్, సందీప్, జనార్ధన్, శ్రీనివాస్, బక్కయ్య, తిరుపతి, రమేష్, యుగేందర్ తదితరులు టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ ఎన్వి రమణ రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు పిటి స్వామి, గోపు ఐలయ్య యాదవ్, నడిపల్లి మురళీధర్ రావు, చిప్ప రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలందరికి కృతజ్ఞతలు

- పరిశ్రమల స్థాపనతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి సిఎం కేసీఆర్ హామీ.
- పదేళ్ల అభివృద్ధి కొనసాగించేలా కారు గుర్తుకు ఓటు వేయండి.
- రామగుండం ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.




**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 25/ అక్షరం న్యూస్:** గోదావరిఖనిలో జరిగిన సీఎం కేసీఆర్ సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు,సహకరించిన బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులకు రామగుండం ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం గోదావరిఖని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ళుగా రాష్ట్రంలో మెరుగైన సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్న సిఎం కెసిఆర్ కి కృతజ్ఞతలు తెలిపేందుకు సుమారు 50 వేల మంది లబ్దిదారులు సహా మొత్తం 80 వేల మంది సభకు హాజరైనట్లు తెలిపారు.నూతన పరిశ్రమల స్థాపనతో పాటు స్థానిక సమస్యలను పరిష్కరించి నియోజకవర్గ%శీ% అభివృద్ధి పథంలో పయనించేలా సహకరిస్తానని సిఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు.గోదావరినదికి కరకట్ట నిర్మాణం,ఎస్.టీ.పీ లు,రామగుండం నియోజక వర్గం నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పనచేయాలని సిఎం ని కోరడం జరిగిందని దానికి వారు సానుకూలంగా స్పందించారన్నారు.రాష్ట్ర మంత్రి కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఏ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించలేదనీ రామగుండం నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించారన్నారు.ఎన్నికల అనంతరం కేటీఆర్ ని ఇక్కడికి ఆహ్వానించి అభివృద్ధి పనులను ప్రారంభించిస్తామన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని,అలాంటి వాటిని ఎవరు నమ్మవద్దన్నారు.పదేళ్ళ కాలంగా జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమాన్ని కొనసాగించేలా ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,కార్పొరేటర్ ఎన్ వి రమణారెడ్డి, కో ఆప్షన్ మెంబర్లు వంగ శ్రీనివాస్ గౌడ్,బుచ్చిరెడ్డి, నాయకులు కౌశిక హరి,గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు,నూతి తిరుపతి,మేతుకు దేవరాజు,జక్కుల తిరుపతి,చిప్ప రాజేశం,గాదం నందు,అల్లం ఐలయ్య,ములకల గోవర్ధన శాస్త్రి, తదితరులున్నారు.

## బీసీలకు రాజ్యాధికారం సిద్ధించాలనే దిశగా జన శంఖారావం...

- 15 మంది అభ్యర్థులను నిలబెట్టాము



**జ్యోతి నగర్ నవంబర్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బీసీలకు రాజ్యాధికారం సిద్ధించాలని దిశగా జన శంఖారావం పార్టీని స్థాపించామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరసింహ రామగుండం నియోజకవర్గం అభ్యర్థి పారవెల్లి జీవన్ రావు అన్నారు. ఎన్ టి పి సి మాతంగి కాలనీలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం పార్టీ ప్రారంభించామని చెప్పారు. ఈ ఎన్నికల్లో మొత్తం 15 స్థానాల్లో పోటీ చేస్తున్నామని ఎన్నికల కమిషన్ తనకు బెండకాయల గుర్తు ఇచ్చిందని అన్నారు. రామగుండంలో కార్మిక నేత తెలంగాణ ఉద్యమకారుడు ఎన్ టి పి సి మాజీ ఉద్యోగి ఈ జీవన్ రావ్ ను నిలబెట్టామని చెప్పారు. పార్టీ సభ్యత్వం 7 లక్షల వరకు ఉందని మొదటిసారిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని వారు చెప్పారు. రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. టిఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి బంధాలు తెరుచుకొని కుటుంబ బంధాలతో పెనవేసుకుపోయిందని చెప్పారు

## ఆర్డీఎఫ్ లో మాక్ పోలింగ్




**వరంగల్, నెక్కొండ అక్షరం న్యూస్:** మండలంలోని రెడ్లవాడ ఆర్డీఎఫ్ పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేలా పాఠశాల ఉపాధ్యాయులు మాక్ పోలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సీహెచ్ చేరాలు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వర్తించే విధులు, బాధ్యతలను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆర్డీఎఫ్ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఆర్. బాబురావు, ఇన్ చార్జి నాగేష్, విజేందర్,పీఈటీ జాటోత్ నాగేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లిలో అక్రమ మద్యం పట్టివేత

- ఎస్డిటిఎఫ్ ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్



**నాగర్ కర్నూల్/తెలకపల్లి /నవంబర్ 25(అక్షరం న్యూస్):** అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన శనివారం తెల్కపల్లి లోచోటుచేసుకుంది ఎస్ డి టి ఎఫ్ ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్, ఎక్సైజ్ ఎస్సై అరుణ లు అందించిన వివరాలు ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ ఫయాసుద్దీన్ ఆదేశం మేరకు తెల్కపల్లి ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఉప్పునుంతల మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో అక్రమంగా దాచి ఉంచిన 15 కాటన్ల మద్యం 750 ఐబి ఫుల్ బాటిళ్లు,129 ఐబి క్వార్టర్ బాటిల్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి టి ఎఫ్ ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్ తో పాటు ఎక్సైజ్ ఎస్ఐ అరుణ కానిస్టేబుల్ లు రాఘవేందర్ రవీందర్ గౌడ్ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎంపీపీ కొమ్ము మధు



**నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/నవంబర్ 25 (అక్షరం న్యూస్):** తెల్కపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొమ్ము మధు శనివారం బి ఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొమ్ము మధు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కనీస గౌరవం కూడా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యలు ఏమున్నాయి అని కూడా ఎమ్మెల్యే అడగలేదని అందుకే బి ఆర్ఎస్ పార్టీని వీడినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి లు తెలకపల్లి ఎంపీపీ కొమ్ము మధుకు కాంగ్రెస్ పార్టీ కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలకపల్లి జెడ్పిటిసి సుమిత్ర , తాడూరు జెడ్పిటిసి రోహిణి గట్టు నెల్లికుదురు ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు మనోహర్ రెడ్డి, వారణాసి శ్రీనివాసులు, జిలాని బాబా, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

- ఎక్సైజ్ సూపరెంటెంట్ మహిపాల్ రెడ్డి




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),నవంబర్ 25, అక్షరం న్యూస్:** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సూపర్డెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని దుబ్బపల్లి చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించిన అనంతరం మండలంలోని పలు మద్యం దుకాణాల రోజువారి అకౌంటు వివరాలను రిజిస్టర్ పుస్తకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నిబంధనలను ఉల్లంఘించి, నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు దుర్వినియోగం చేయకుండా ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ తనిఖీలలో సుల్తానాబాద్ ఎక్సైజ్ సీ.ఐ.సామ్యూల్ ఆనందరావు తోపాటు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్ / నవంబర్: 25** కాంగ్రెస్ పార్టీలో చేరిన కిష్టు నాయక్ తండ, అక్కపల్లి గ్రామస్తులు గిరిజన మహిళలు శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరసయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేకే మహేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిప?

# వంద శాతం ఓటింగ్‌లో పాల్గొనండి..

- కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రతన్ సింగ్.



**హనుమకొండ/అత్మకూర్, నవంబర్ 25,అక్షరం న్యూస్:** ఈనెల 30 తేదీన జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఓటున్న ప్రతి ఒక్కరు వంద శాతం ఓటింగ్ లో పాల్గొనాలని కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఠాగూర్ రతన్ సింగ్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సురేష్ కుమార్ చేతుల మీదుగా వంద శాతం ఓటింగ్ లో పాల్గొనాలని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రతన్ సింగ్ మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న ఎన్నికల్లో ఓటింగ్ శాతం కేవలం 40 నుండి 70% లోపే పోలింగ్ జరుగుతుందన్నారు. దీనివల్ల కేవలం 30 శాతం ఓట్లు వచ్చిన అభ్యర్థి విజయం సాధిస్తున్నారని 30% ఓట్లతో గద్దె నెక్కి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని దీనివల్ల దేశాభివృద్ధి కుంటు పడుతోందని ఆయన అన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు, విద్యావంతులు, మేధావులు ఆలోచించాలన్నారు . ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించి సరైనా నాయకున్ని ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్ గౌడ్,సలహాదారు మైస శ్రీనివాస్, ఆర్ఐ రవీందర్రావు, కన్స్యూమర్ ఫోరం మండల అధ్యక్షులు సముద్రాల విజేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మహిళలను ఆకర్షిస్తున్న కోరుకంటి ఉజ్వల ఎన్నికల ప్రచారం



- రామగుండం నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ గెలుపు కోసం ఆయన కుమార్తె ఉజ్వల వినూత్న ప్రచారం

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 25/అక్షరం న్యూస్:** తన తండ్రి రామగుండం నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని చందర్ కుమార్తె ఉజ్వల నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం ప్రజలను మహిళలను ఆకర్షిస్తుంది.గత పది సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికల్లో చందర్ గెలుపు కోసం ఆయన సతీమణి విజయ వినూత్న రీతిలో తనదైన శైలిలో ప్రచారం చేశారు ఆమె లేకపోవడం తల్లి స్వర్గస్తురాలు కావడంతో తండ్రి గెలుపును కుమార్తె ఉజ్వల భుజాల పై వేసుకుంది.మహిళలు ప్రజలు తమకు విజయమ్మ గుర్తొస్తుందంటూ ఉజ్వలను ఆదరిస్తూ ఆమె ప్రచారానికి ఆకర్షితులవుతున్నారు. తను కూడా మహిళలతో ప్రజలతో మమేకమవుతూ ఒక కుటుంబ సభ్యురాలుగా కలిసిపోతుంది.తనదైన శైలిలో ఉజ్వల ప్రచారం నిర్వహిస్తూ అందరిని ఆకట్టుకుంటుంది. రామగుండం కార్పోరేషన్ పరిధిలోని 36 వ డివిజన్ లో శనివారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కుమార్తె కోరుకంటి ఉజ్వల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్ ప్రజలకు రామగుండం నియోజకవర్గం లో బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే చందర్ చేసిన అభివృద్ధిని వివరించారు.రామగుండం నియోజకవర్గం లో గత 5 ఎళ్లుగా ఎమ్మెల్యే చందర్ ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు.రామగుండం నియోజకవర్గం లో బీ ఆర్.ఎస్ పార్టీ విజయం సాధించడంఖాయమని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రెండవ సారి గెలబోతు న్న రన్నారు.14 వ డివిజన్ లక్ష్మిపూరంలో పొన్నం రాజ మణి ఆధ్వర్యంలో జ్యోతి,లక్ష్మి,పద్మ, మరియమ్మ వాణి కంది స్వరూపతో పాటు 50 మంది మహిళలు బీ.ఆర్.ఎస్‌లో చేరారు. వారిని కోరుకంటి ఉజ్వల గులాబీ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు.

# మద్యానికి బానిసైన వ్యక్తి మృతి...

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) నవంబర్ 25 :** మద్యానికి బానిసై వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కౌడగాని మాధవ రావు (36)కు గత 15 సంవత్సరాల క్రితం దేవరుప్పల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనిత తో వివాహం జరిగింది. కొంతకాలం అన్యోన్యంగా కొనసాగి%శీ%ది, ఇటీవల తన భర్తతాగుడు కారణంగా గొడవలు జరుగుతుండేవని తెలిపారు. అతని తీరులో మార్పు పోవడంతో విసుగు చెందిన భార్య హను మకొండలోని తన పుట్టింటికి ఇద్దరు పిల్లలను తీసుకొని కొద్దీ రోజుల క్రితం వెళ్లిపోయింది.భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో



మనస్థాపానికి గురైన మాధవరావు మద్యానికి మరింత బానిసైనట్లు తెలిపారు.దింతో అతని ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించడంతో కొంతకాలం ఆసుపత్రిలో చికిత్స కూడా తీసుకుని ఈమధ్యనే అతను డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చినట్టు తెలిపారు. అయినా కూడా అతని తీరు మారకపోగా మరింత మద్యానికి బానిస కాగా ఆరోగ్యం పూర్తిగా విషమించి మృతి చెందాడు.అతను ఇంట్లో ఒంటరిగా ఉండటంతో ఎవరు అంతగా గమనించలేదు.కానీ శనివారం చుట్టుపక్కల ఉన్న వారికీ మాధవరావు ఇంటి నుండి కుళ్ళిపోయిన వాసన వస్తుండడంతో అనుమానం వచ్చిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. మృతునికి ఇద్దరు కూతుళ్ల ఉన్నారు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# "వనమా గెలుపుకు స్టార్ క్యాంపెయినర్లుగా వనమా మనవరాళ్లు "

? తాత వనమా గెలుపే లక్ష్యంగా గడపగడప, వాడవాడలా ముమ్మర ప్రచారం....
?ప్రచారంలో ప్రజల మన్ననలు పొందుతున్న వనమా మనవరాళ్లు డా.వనమా ఆలేఖ్య , వనమా మనీషా, వనమా హర్షిని
?ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు వనమా :డా.వనమా ఆలేఖ్య
?మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిన కేసీఆర్ సర్కార్ : వనమా మనీషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.25/అక్షరం న్యూస్:** ప్రతి మగాడి గెలుపు వెనుక ఒక ఆడది ఉంటుందని మీరు వినే ఉంటారు కానీ కొత్తగూడెం నియోజవర్గంలో తాత గెలుపు కోసం ముగ్గురు మనవరాళ్లు రంగంలోకి దిగి ముమ్మర ప్రచారం చేస్తూ నియోజకవర్గ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గా సిట్టిం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పోటీ చేస్తున్నారు .ఆయనకు ఇద్దరు కుమారులు వారి సంతానమే డా.వనమా ఆలేఖ్య , వనమా మనీషా, వనమా హర్షిని . ప్రతి ఎన్నికల్లో తాత వనమా గెలుపుకై నియోజకవర్గంలో గడపగడపకు, వాడవాడలా అలుపెరగని ప్రచారం నిర్వహిస్తుంటారు. తాత వనమా ఎమ్మెల్యే గా ఉంటేనే కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలకు వివరిస్తూ తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. వనమా గెలుపుకు అహర్నిశలు శ్రమిస్తు ఆయన గెలుపును తమ భుజస్కంధాలపై వేసుకుని ముమ్మర ప్రచారానికి శ్రమిస్తున్నారు. వారి ప్రచారశైలి ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రచారంలో ప్రతి ఒక్కరినీ అన్నా ,అక్కా అంటూ పలకరిస్తూ వనమా వెంకటేశ్వరరావు గుర్తు కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్న తీరు చూస్తుంటే వనమా గెలుపు పక్కా అనే సందేహం వ్యక్తం అవుతోంది.వీరి ప్రచారం ముఖ్యంగా యువత దృష్టిని ఆకర్షిస్తోంది.బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో కొత్తగూడెం నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తూ ఇంటింటికీ ప్రచారం చేస్తున్నారు.తాత వనమా హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు, షాదీముబారక్, ఆసరా పించన్లు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు,దళితబంధు, మైనార్టీ బంధు తదితర పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా గెలుపుకు వనమా ఆలేఖ్య విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా గెలుపుకు వనమా మనవరాళ్లు స్టార్ క్యాంపెయినర్లుగా నిలుస్తున్నారు.



**తాత వనమా కు తోడుగా నియోజకవర్గంలో మనవరాళ్ల విస్తృత ప్రచారం....**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపుకై వనమా మనవరాళ్లు వనమా మనవరాళ్లు డా.వనమా ఆలేఖ్య , వనమా మనీషా, వనమా హర్షిని విస్తృత ప్రచారం నిర్వహించారు. శనివారం ఒక్కరోజే నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ ,ఎం.జి.రోడ్ కొత్తగూడెం లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా గెలుపులో భాగంగా సుజాతనగర్ లో నిర్వహించిన ప్రచారంలో ఎంపీ నామ నాగేశ్వరరావు ,పినపాక నియోజకవర్గ ఇంచార్జి కోనేరు చిన్న తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని ,కొత్తగూడెం అభివృద్ధి ని పరుగులు పెట్టించిన వనమా ను గెలిపించాలని , ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్ ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి గడపకు బీఆర్ఎస్ పథకాలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని , కేసీఆర్ బీమా ఇంటికి ధీమా పేరుతో 5 లక్షల రూపాయలు, అన్నపూర్ణ పథకం ద్వారా రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, పింఛన్లు పెంపుదల ,రైతుబంధు 12000 నుంచి 16 వేల వరకు పెంపు, ప్రతి నియోజకవర్గంలో గురుకులాల ఏర్పాటు ,15



లక్షల రూపాయలతో కేసీఆర్ ఆరోగ్య రక్ష, ప్రతి మహిళలకు ప్రతి నెలా 3000 అందించేందుకు సౌభాగ్య లక్ష్మి పథకం ,400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ , మరెన్నో సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ మీ ముందుకు తీసుకురాబోతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పి మభ్యపెట్టే నాయకులను నమ్మకండని ,అభివృద్ధి అంటేనే వనమా వనమా అంటేనే అభివృద్ధి అనే విషయాన్ని గట్టిగా చెప్పేందుకు కారు గుర్తుపై





## ఇంటింటి హస్తం ప్రచారం

- కాంగ్రెస్ పార్టీ అయిజ టౌన్ ప్రెసిడెంట్ మధు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్25/అక్షరం న్యూస్:** మండల పరిధిలో ఇంటింటి హస్తం ప్రచారం కాంగ్రెస్ పార్టీ అయిజ టౌన్ ప్రెసిడెంట్ మధు. అనంతరం ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అయిజ పట్టణంలోని 17వ వార్డుకు ఇన్చార్జిగా ఉన్న టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాస్టర్ మధు కుమార్ ప్రతి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వార్డు ప్రజలకు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఆడబిడ్డను ఆశీర్వదించండి



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్ / నవంబర్ 25:** ఆడ బిడ్డ ను ఆశీర్వదించండి అంటూ సిరిసిల్ల భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమదేవి కోరారు.శనివారం రోడ్డు షో సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం నుండి పాత బస్టాండ్ వరకు కొనసాగింది.రోడ్డు షో సందర్భంగా మహిళలు భారీ ఎత్తున తరలివచ్చారు.భాజపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని రోడ్డు షో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గం లో కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. మోడి అభివృద్ధి తో పాటు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు భాజపా ను ఆశీర్వదించాలని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆడబిడ్డను గెలిపించాలని కోరారు.రోడ్డు షో లో రాణి రుద్రమ దేవి వెంట భాజపా మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి, నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి, చందపట్ల రాజిరెడ్డి, మిరియాల్ కార్ రవి, వెంకటాపూర్ ఉపసర్పంచ్ మెడిశెట్టి బాలయ్య, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కోనేటి సాయన్న, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదర్ షాకోట్‌లో 18 పడిపూజా



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 25/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ హైదర్ షాకోట్ గ్రామంలో దండోతీ కార్ సంతోష్ కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో 18 పడి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గురుస్వామి ఉమాశంకర్ రెడ్డి అయ్యప్పకు పడి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన స్వరూప భజన మండలి గురు స్వాములు రాజశేఖర్, నవీన్‌ల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుస్వాములు కరింగుల గోపి గౌడ్, సుధాకర్, మల్లేష్ యాదవ్, శ్రీనాథ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సాయి, రవి, గంట స్వామి, జతిన్, కత్తి స్వామి హార్దిక్ సాయి, శశాంక్ తదితరులు పూజలో పాల్గొన్నారు. వారితో పాటు బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు రవీందర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, సంతోషి రాజిరెడ్డి తదితరులు పాల్గొని పూజలు చేశారు.

## 5 నియోజకవర్గాలలో 312 ఈవిఎంలు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/నవంబర్ 25/ అక్షరం న్యూస్:** పినపాకకు 68, ఇల్లందు 75, కొత్తగూడెం 113, అశ్వారావుపేట 30, భద్రాచలం 26 మొత్తం 312 ఈవిఎం లు ఇస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం రాత్రి ఈవిఎం గోదాంను పరిశీలించారు. శుక్రవారం నిర్వహించిన ఈ. వి.ఎం కమిషనింగ్ లో సమస్యలు రావడం పట్ల అదనంగా అన్ని నియోజకవర్గాలకు ఈవిఎంలు ఇస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. 30 శాతం రిజర్వ్ లో ఉండాలని చెప్పారు. అనంతరం ఈ విఎం లు ర్యాన్డ మైజేషన్ నిర్వహించారు. శనివారం ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు. ఈ వి ఎం లు కమిషనింగ్ నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు.

## అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదులు

**- సి విజిల్ యాప్ కు కానీ, 1950 24 గంటలు పని చేయు కంట్రోల్ రూముకు తెలియజేయండి**

**- బిఫిర్యాదు చేసిన వ్యక్తుల సమాచారం గొప్యంగా ఉంచుతాం...**

**- బిజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 25/ అక్షరం న్యూస్ :** ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో బాగంగా తనిఖీలలో 2 కోట్ల 96 లక్షల 60 వేల రూపాయల నగదు సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. పట్టుబడిన నగదుకు సంబంధించి తగిన ఆధారాలతో జిల్లా గ్రీవాన్స్ కమిటీ పరిశీలన తదుపరి 2 కోట్ల 58 లక్షల 93 వేలు విడుదల చేసినట్లు ఆమె చెప్పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు సి-విజల్ యాప్ ద్వారా 222 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 2750 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు వినియోగించుకోవాలని చెప్పారు. అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదులు సి విజిల్ యాప్ కు కానీ, 1950 24 గంటలు పని చేయు కంట్రోల్ రూముకు కానీ తెలియచేయాలని, పిర్యాదు చేసిన వ్యక్తుల సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## పెద్దపల్లి పట్టణ గౌడ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన కోట సమ్మయ్య గౌడ్ కు సన్మానం



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 25 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణ గౌడ సంఘం అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కోట సమ్మయ్య గౌడ్ ను పలువు గౌడ మీడియా మిత్రులు ఘనంగా సన్మానించారు. శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ కేబుల్ సీనియర్ కెమెరామెన్ తిర్రి సుధాకర్ గౌడ్, ప్రైమ్ నైన్ రిపోర్టర్ తిర్రి శంకర్ గౌడ్, ఎన్ టీవీ రిపోర్టర్ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, సిక్స్ టీవీ రిపోర్టర్ మారుపాక అంజి, పలువురు గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మొద్దు

**- కాంగ్రెసును నమ్మితే నట్టేట మునిగినట్టే**

**- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి**



**జఫర్ గడ్, నవంబర్25, అక్షరంన్యూస్ :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయాలనీ ప్రయత్నం చేస్తున్నారని అందుకు ప్రజలు నమ్మరదని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు.శనివారం జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని ఉప్పుగల్లు, కునూర్, జఫర్ గడ్ గ్రామాల్లో ఆత్మీయ సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నేతలు మరో మారు మోసపూరిత ప్రకటనలతో వస్తున్నారని వారిని నిలదీయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు, రైతులకు 24 గంటల కరెంటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అందిస్తున్నారా అని ప్రశ్నించారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల ఒక బహిరంగ సభలో రైతులకు ఐదు గంటల కరెంటు ఇస్తున్నట్లు స్పష్టంగా చెప్పారన్నారు. గత ప్రభుత్వాల పాలనలో కరెంటు కష్టాలు పడ్డామని నేడు సీఎం కేసీఆర్ పాలనలో ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో కేసిఆర్ నాయకత్వాన్ని బలపరచి మూడోసారి ముఖ్య మంత్రిని చేయాలన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే రైతుబంధు ఆసరా పెన్షన్లు ప్రతి మహిళకు 3000 ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు.తిడుగు గ్రామ ప్రజల కోరిక మేరకు గెలిచిన వెంటనేఫంక్షన్ హాల్ను మంజూరు చేస్తానని తెలిపారు.నిజాయితీగా పని చేశానని తనకు మరొకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్లో కుమ్ములాటలు దోచుకున్నది దాచుకుంటారని ఆరోపించారు. అందరికీ అందుబాటులో ఉంటున్న ఏ ఆపద వచ్చిన నేను మీకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా మేనిఫెస్టో ఉందని ప్రజలకు వివరించారు. కేసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని అన్నారు.అనంతరం ఇతర పార్టీల కార్యకర్తలు కడియం సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, ఎంపీపీ సుదర్శన్,జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు జయపాల్ రెడ్డి,కడియం పౌండేషన్ సభ్యులు,జిల్లా నాయకులు బానోత్ రాజేష్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్లు అనిత సుధాకర్ బాబు, సొంటి రెడ్డి సంపత్ రెడ్డి, గాదెపాక సువర్ణ అయోధ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ తాటికాయల వరుణ్, ఎంపీటీసీ దేవేందర్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్,రాజు,నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి ప్రహ్లాద్‌కు ఎమ్మెల్యేగా ఒక్క సారి అవకాశం ఇవ్వండి

**- మండల అధ్యక్షులు జనగాం వెంకటేశ్వర్లు**



**మహబూబాబాద్ జిల్లా/గంగారం/ నవంబర్25( అక్షరం న్యూస్):** గంగారం మండలం వివిధ గ్రామాల్లో బిజెపి మండల అధ్యక్షులు జనగాం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ములుగు నియోజకవర్గం బీజేపీ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆజ్మీరా ప్రహ్లాద్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు.గంగారం కోమట్లగూడెం చింతగూడెం జంగాల పల్లి తండాలో మరియు మ(రిగూడెం కామారం పూనుగోండ్ల లో గడప గడపకు తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ ఆజ్మీరా ప్రహ్లాద్ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిచారు.భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని ముఖ్య లక్ష్యంగా,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆజ్మీరా ప్రహ్లాద్ నీ గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బానోత్ శివరాం కోశాధికారి బొల్లి సుధాకర్ ఈక నరేష్ కోండురి సంతోష్ జాడి దిలీప్ కుమార్ మాజీ మండల అధ్యక్షులు పూజారి రవి కార్యకర్తలు ఇర్ప భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మంత్ షిండే విజయంలో అందరు భాగస్వామ్యం కావాలి



**మద్నూర్ / నవంబర్ 25(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జుక్కల్ బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి హన్మంత్ షిండే విజయంలో అందరు భాగస్వామ్యం కావాలని మైనారిటీ క్రిస్టియన్ రాష్ట్ర చైర్మన్ రాజేశ్వర్ రావు పిలిపునివ్వడం జరిగిందని మద్నూర్ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్ తెలిపారు. శనివారం రోజున మెనూర్ గ్రామంలో బి. ఆర్. ఎస్. పార్టీ నాయకులతో రాజేశ్వర్ రావు సమావేశం ఏర్పార్చడం జరిగింది. సమావేశం లో రాజేశ్వర్ మాట్లాడుతూ కార్యకర్తలు ప్రతి ఒక్కరు తమ యొక్క గ్రామాలలో ప్రతి ఇంటికి వాడ వాడ కు తిరుగుతూ హన్మంత్ షిండే చేసినటువంటి అభివృద్ధి పనులు, రాష్ట్రం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకోవెళ్లి అవగాహన కల్పించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెల్పించి జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని కార్యకర్తలను కోరారు. సమావేశం లో నాయకులు ప్రతి ఒక్కరు ఎన్నికలు అయ్యే వరకు కష్టపడి హన్మంత్ షిండే గెలుపు కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి గోవింద్, మండల పార్టీ అధ్యక్షుడు బన్సీ పటేల్, మైనారిటీ సీనియర్ నాయకులు మొయిన్ పటేల్, మద్నూర్ ఉప సర్పంచ్ విట్టల్, మాజీ సర్పంచ్ రామ, యువ నాయకుడు గంగాధర్, రాచుర్ సర్పంచ్ శంకర్ పటేల్ , తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ ఇంటింటా విస్తృత ప్రచారం.



**వెల్గటూర్/ జగిత్యాల /అక్షరం న్యూస్:** అవ్వా బాగున్నవా.. అక్కా బాగున్నవా...బాపు బాగున్నవా.. అంటూ ఆప్యాయతగా పలరిస్తూ ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతోగెలిపించాలని శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ తో పాటు గ్రామ పెద్దలతో నాయకులు కలసి కుమ్మరిపల్లి గ్రామంలో వార్డుల్లో ఇల్లిల్లు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ సర్పంచ్ కొప్పుల విద్యా సాగర్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల మల్లేష్, మాజీ సర్పంచ్ లు ముచ్చర్ల మల్లయ్య, జక్కుల రామన్న,జక్కుల లచ్చయ్య, జక్కుల అంజయ్య,ఎర్రం పోచమల్లు,గుండ గంగారాం,జక్కుల మల్లేష్,ఎర్రం గట్టయ్య,జక్కుల వెంకయ్య,గుండ రాయలింగు,జక్కుల చిన్నయ్య, బోగ శంకరయ్య,చిలివేరు సత్తయ్య,పెద్ధోళ్ల రాజేష్,పెద్ధోళ్ల సత్తయ్య, ఎల్లంలు చిన్న మొండయ్య,సంఘ చిరంజీవి, పెద్దోళ్ల మల్లయ్య,పెద్ధోళ్ల నర్సయ్య, జక్కుల శీను, జక్కుల పోచమల్లు,జక్కుల చంద్రయ్య,జక్కుల చెందు,ధ్యాగటి నారాయణ, నల్లూరి రవి,రాం రమేష్,వడకపురం చంద్రయ్య,రాజేందర్,బీస ముజ్జయ్య,కొప్పుల రాజీవ్, కొప్పుల లచ్చయ్య, కొప్పుల రాజేశం,కొప్పుల మురళీ, కొప్పుల మీనయ్య,ముచ్చర్ల ఐలయ్య,అల్లె కుమార్,అల్లె గంగన్న,అల్లె కొమురయ్య,కొప్పుల చంద్రయ్య,కొప్పుల లక్ష్మయ్య,కొప్పుల రాజశేఖర్,చిలివేరు లింగయ్య,కొప్పుల హనుమయ్య, వేల్పుల అశోక్,వేల్పుల పోచయ్య,కొప్పుల ముత్తయ్య, కొప్పుల వేములవాడ, కొప్పుల ఎల్లయ్య,ఎర్రవెని గంగయ్య,ఎర్రవెని అంజయ్య,జక్కుల రాజయ్య, జక్కుల మల్లేష్,జక్కుల గంగయ్య,కొప్పుల వెంకయ్య,జక్కుల దశరథం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి అన్ని అబద్ధాలే మాట్లాడారు

**- కెసిఆర్ మాటల్లో పసా లేదు ఎలాంటి కొత్తదనం లేదు.**

**- రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం ఎస్ రాజ్ ఠాకూర్.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 25/అక్షరం న్యూస్:** గోదావరిఖని సింగరేణి స్టేడియంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని అబద్ధాలే మాట్లాడారని,సీఎం కేసీఆర్ మాటల్లో ఎలాంటి కొత్తదనం లేదని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ పార్టీ రామగుండంను సమస్యల గుండంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి అప్పుల ఊబిలో చిక్కుకుందని సీఎం కేసీఆర్ అసత్యపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. సింగరేణి నష్టాల్లో ఉన్నప్పుడు బి ఐ ఎఫ్ ఆర్ నుండి బయటకు తీసుకు వచ్చింది కాంగ్రెస్ పార్టీ అని,అందులో అప్పటి కేంద్ర మంత్రి కాక వెంకటస్వామి కృషి ఉందని గుర్తుకు చేశారు. అలాగే రామగుండం కార్పొరేషన్ కు వందల కోట్లు ఇస్తున్నామని ప్రకటనలకే పరిమితమయ్యారు తప్ప అభివృద్ధిపై స్పష్టమైన వైఖరి చెప్పలేకపోయారన్నారు. రామగుండం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# ముస్లింల ఐక్యతతో కూనంనేని నీ భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

**-అంజుమన్ ఏ ఉమ్మదియా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు నయీమ్ ఖురేషి...**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /నవంబర్ 25/అక్షరం న్యూస్ :** కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, టీజేఎస్, బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపుని కాంక్షిస్తూ రహీం ఖురేషి కార్యాలయం నందు ముస్లిం జమాతుల పత్రిక సమావేశం శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అంజుమన్ ఏ ఉమ్మదియా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు నయీమ్ ఖురేషి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏర్పడిన 4 నెలలలో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కేసీఆర్ చెప్పిన మాట తుంగలో తొక్కి ముస్లిం విద్యార్థులకు నిరుద్యోగులకు ముస్లిం సమాజానికి నమ్మకద్రోహం చేశారని ఆయన విమర్శించారు. ముస్లిం కార్పొరేషన్ లోన్లు ఇవ్వకుండా పేద ముస్లిం ప్రజలకు మరింత పేదరికంలో నెట్టి వేసే విధంగా ఈ ప్రభుత్వం వైఖరి ఉందని ముస్లింలకు ప్రభుత్వం చే అందే ప్రతి పథకం పేద ముస్లింలకు అందాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని అదేవిధంగా కొత్తగూడెంలో కాంగ్రెస్, సిపిఎం, టీజేఎస్, టిడిపి బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ని గెలిపించుకోవాలని ఏర్పాటుచేసిన జమాతే ఉల్మా హింద్, జమతే ఇస్లామీ హింద్, ఐలే హదీస్, హైలే సున్నత్వల్ జమాత్, అంజుమన్ ఏ మొహమ్మదియా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ కూనంనేని కి పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని కొత్తగూడెంలో ఉన్నటువంటి ప్రతి ముస్లిం కంకి కొడవలి గుర్తుపై ఓటు వేయవలసిందిగా నయీమ్ ఖురేషి కోరారు. ఈ కార్యక్రమంలో ఎండికరీం పాషా, ఎండి గౌసుద్దీన్, కమార్ హుస్సేన్, ఫైజోద్దీన్, ఎండి షరీఫ్, తాజుద్దీన్, బాబు జానీ యాకుబ్ ఖాద్రి,అబ్దుల్ కరీం, మైబూబ్ ఖాద్రి, అఫ్జల్ జానీ పాషా, ఎండి ఖాదర్, అన్వర్, ఎండి అమీర్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## కమీషన్ల ఎమ్మెల్యేను ఇంటికి పంపిద్దాం

– ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి: మదన్ మోహన్





**కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/నవంబర్ 25/అక్షరం న్యూస్:** కమిషన్ల ఎమ్మెల్యేను ఇంటి కి పంపాలని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్ అన్నారు శనివారం నియోజ కవర్గంలోని రామారెడ్డి మండలంలో ఆయ న తన ప్రచారాన్ని నిర్వహించారు గ్రామాల లో ఆయనకు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కా ర్యకర్తలు డప్పులతో మహిళలు బోనాలతో ఘనంగా ఆహ్వానించారు. ఈ సంధ్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు నల్లమడుగు సురేందర్ ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృ ధి శూన్యమని,అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్యేగా గెలిపిస్తే సొంత ప్రయోజనాల కోసం బిఆర్ఏస్ పార్టీకి అమ్ముడుపోయాడని ఆ రోపించారుఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, వైస్ ఎంపీపీ ర వీందర్ రావు కాంగ్రెస్ సీనియర్ నాయకు లు మహేందర్ రెడ్డి,ఎంపీటీసీ ప్రవీణ్ గౌడ్, లక్ష్మా గౌడ్, అంబాయి ప్రసాద్, లక్ష్మీరాజం, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కా ర్యకర్తలు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కోరిన రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 25/ అక్షరం న్యూస్ :** జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భద్రత బలగాలను మరింత పెంచాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. పోలీస్ ఫోర్స్‌ను పెంచాలని కోరుతూ శనివారం రాజేంద్రనగర్ రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సులేమాన్‌నగర్, శాస్త్రీపురం, అత్తాపూర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లలోని పలు బూత్‌ల వద్ద అధికారులు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. కొందరు తమ అనుచరులతో కలిసి ఈ బూత్‌లను తమ ఆదీనంలోకి తీసుకోని రిగ్గింగ్ చేసేందుకు ఆస్కారం ఉన్నాయన్నారు. గత ఎన్నికల్లో ఇలాంటి చర్యలు అనేకం జరిగాయన్నారు. అధికారులు ఈ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, రిగ్గింగ్ తదితర ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సజావుగా జరిగేలా చూడాలని కోరామన్నారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## అభివృద్ధి చేశాం.. మరో అవకాశం ఇవ్వండి

**-ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి**



**హనుమకొండ/అత్మకూరు, నవంబర్ 25, అక్షరం న్యూస్:** పరకాల నియోజకవర్గంలో అనేక సమస్యలను పరిష్కరించాం.. అభివృద్ధి చేశాం.. తమకే ఓటు వేయాలని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి ఓటర్లను అభ్యర్థించారు. ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామంలో శనివారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరకాల నియోజకవర్గంలో 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేశామని స్పష్టం చేశారు. మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటి 23 లక్షల 72 వేల 360 రూపాయలు విడుదల

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -25 అక్షరం న్యూస్:** తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 63 లక్షల 72 వేల 360 రూపాయల్లో, కోటి 23 లక్షల 72 వేల 360 రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు కోటి 63 లక్షల 72 వేల 360 రూపాయలు నగదు జప్తు చేసి , సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి , కోటి 23 లక్షల 72 వేల 360 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 40లక్షల రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని, ఇప్పటి వరకు సి-విజల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 187 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 1551 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం

**- తోకల శ్రీనివాస్‌రెడ్డి**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 25/ అక్షరం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్ర నగర్ నియోజకవర్గం నుంచి తాను గెలవడం ఖాయమని బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే తనకు అపర చాణక్యుడు అమిత్ షా ఆశీర్వాదాలు లభించాయని తెలిపారు. తాజాగా రాజకీయ ఉద్దండుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా తనను ఆశీర్వదించి అండగా నిలిచారని తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ విజయ సంకల్ప యాత్రలో తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మహేశ్వరం, ఎల్బీ నగర్ నియోజకవర్గాల అభ్యర్థులు అందె శ్రీరాములు యాదవ్, సామా రంగారెడ్డి తదితరులతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాల ని ఓటర్లకు పిలుపునిచ్చారు. మోదీ మీటింగ్ తర్వాత బీజేపీ శ్రేణుల్లో అత్మ స్థైర్యం పెరిగిందని, అన్ని వర్గాలుకూడా తమకు అండగా నిలుస్తాయని తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందర**



**జఫర్ గడ్, నవంబర్25,అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని గర్మలపల్లి, వెంకటాపూర్,రఘునాథపల్లి, కునూర్, తీగారం, సూరారం గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గ్రామ ప్రజలతో మాట్లాడుతూ నాయకులు ఇప్పటి వరకు ఏమి పట్టించుకోలేదని మాకు సరైన రోడ్డు సౌకర్యం లేదని ఇండ్లు కట్టేయలేదని, విద్యార్థులకు సరైన పాఠశాల కూడా లేదని ప్రభుత్వా హాస్పిటల్ కూడా లేదు, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని ఆనాడు కాంగ్రెస్ హయాంలో కేటాయించిన ఇండ్ల స్థలాలను మళ్లీ అక్కడ నివసిస్తున్న ప్రజలకే కేటాయించాలని కోరడం జరిగినది ఆనాడు కాంగ్రెస్ సమయంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్ల లోని ఉన్నాము కేసిఆర్ ప్రతి రంగాన్ని దోచుకోవడం దాచుకోవడమే తప్ప సామాన్య ప్రజలకు ఈ ప్రభుత్వం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని తెలియజేయడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి సింగపురం ఇందిరా మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసింది కానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచిన ఒక రైతులుకు పూర్తిగా రుణ మాఫీ చేసిన దాఖలు లేవు కొత్తగా రుణాలు ఇచ్చిన సందర్భం లేదు ఆనాడు రైతులకు సబ్సిడీ కింద ఎరువులు వ్యవసాయ పనిముట్లు డ్రిప్ పైపులు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది.గత సంవత్సరం ఎన్నికల సమయంలో రాజైన గెలిపియండి జఫర్గడ్ మండలాన్ని వరంగల్లో కలుపుతానని మాట ఇచ్చిన ఈ ఐదు సంవత్సరాలలో కలపడానికి ఏ అడ్డంకులు ఉన్నాయో తెలిపిన తర్వాతనే ఈ మండలంలో అడుగు పెట్టాలి ఇన్ని రోజులు గన్పూర్ నియోజకవర్గంలోని సమస్యల పట్ల అంటే ఆలోచన లేకుండా ఇప్పుడు నాకు ఓటేయండి అభివృద్ధి చేస్తానని చాలా విడ్డూరంగా ఉంది.కావున కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపు నివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, మైనారిటీ సభ్యులు ఎండీ ముక్తర్ ఆలీ, జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు,మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు




**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 25 అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు మరియు పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన శ్రీకృష్ణ యూత్ సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. యూత్ అధ్యక్షులు పంది వెంకటేష్, ఉపాధ్యక్షులు బోడుక మహేష్, మామిడి సంపత్, మామిడి రమేష్, మామిడి సురేష్, బోడుక ప్రశాంత్, గోగు సందీప్, మాదాసి చందు, రాపత్తి సతీష్,భూపతి గణపతి, కొడకాని శివ, మామిడి తేజ, గోగు కిషోర్ బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే దాసరి కండువా కప్పి సాధారణంగా పార్టీలకు ఆహ్వానించారు.ఈ సందర్భంలో యువకులు మాట్లాడుతూ దాసరి మనోహర్ రెడ్డి గారి గెలుపు కోసం కృషి చేస్తామంటూ రానున్న ఎన్నికల్లో గెలిచే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కు రవీందర్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ భూషి సదాశివరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల కుమారస్వామి, లెక్కల వేణు, జక్కే విష్ణువర్ధన్ గౌడ్, మూడెత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీ.ఆర్.ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

**- కేంద్రం నిధులతోనే కేసీఆర్ పథకాల అమలు**
**- రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్య**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 25/ అక్షరం న్యూస్ : బీఆర్ఎస్ పార్టీది అసమర్ధ పాలన అని, ప్రకాష్ గౌడ్ ది చేతగాని తనంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి దారి తప్పిందని రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్ దేవ్ పల్లిలోని తోకల శ్రీని వాస్ రెడ్డి నివాసంలో భారీగా చేరికలు జరిగాయి. బృందావన్ కాలనీ సహా వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కార్యక ర్తలు బీజేపీలో చేరారు. వారికి కాషాయకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి తోకల, అందరం కలసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. అనంతరం, రాజేంద్రనగర్, నార్సింగి, పుప్పాలగూడ ఏరియాలకు వెళ్లి అక్కడ వివిధ గేటెడ్ కమ్యూనిటీ ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాలకు వందల కోట్లు ఇచ్చి రాజేంద్రనగర్ నియోజకవర్గానికి పది కోట్లు కూడా ఇవ్వరా అని ప్రశ్నించారు. నిధులన్నీ మోదీ సర్కారు ఇస్తుంటే తామే పనులు చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అసమర్ధ పాలన, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతగానితనం వల్లే రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు, ఐటీ హబ్ లు, ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నప్పటికీ నియోజక వర్గంలో అనుకున్న స్థాయిలో డెవలప్ మెంట్ కాకపోవడానికి పాల కులకు ముందు చూపు లేకపోవడమే కారణమని విమర్శించారు. మాస్టర్ ప్లాన్ అమ లులో ఉన్నప్పటికీ అధికార పక్షం కమీషన్లకు కక్కుర్తి పడి ఇష్టారాజ్యంగా నిర్మాణాలకు అనుమతి ఇస్తుండడంతో రోడ్ల విస్తరణ ఆగిపోయి ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తోకల శ్రీనివాస్ రెడ్డి ఇవాళ నియోజకవర్గంలో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

